# పత్రికా ప్రకటన

30.08.2018

సమీకృత మత్స్య అభివృద్ధి పథకం క్రింద అర్హులైన మత్స్యకారులకు సెప్టెంబర్ 5 వ తేదీన ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పీపుల్స్‌ప్లాజాలో వెయ్యి కోట్ల రూపాయల ఖర్చుతో వాహనాలు, వలలు, ఇతర పరికరాలు పంపిణీ చేసేందుకు భారీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలోని తన చాంబర్‌లో కార్యక్రమ ఏర్పాట్లపై పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మత్స్యశాఖ కమీషనర్ సువర్ణలతో సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మత్స్యరంగ అభివృద్ధికోసం, మత్స్యకారుల సంక్షేమంకోసం తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మత్స్యకారులకు సుమారు 1000 కోట్ల రూపాయల ఖర్చుతో సబ్సిడీపై లక్ష మందికి ద్విచక్ర వాహనాలు, లగేజి ఆటోలు, ట్రక్కులు, వలలు, కియోస్కులు తదితర పరికరాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 5 వ తేదీన పీపుల్స్‌ప్లాజాకు వాహనాలు, ఇతర పరికరాలను తీసుకునేందుకు లబ్ధిదారులైన మత్స్యకారులు పెద్దఎత్తున వస్తారని, అందుకు తగినట్లుగా వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.